ఆంధ్రజ్యోతి

తమిళనాడు • బుధవారం 6 ఫిబ్రవరి 2019

# శ్రీరామచంద్రా వర్సిటీలో నేడు అంతర్జాతీయ అనాటమీ సదస్సు

చెన్నై, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): పోరూరులోని శ్రీరామచంద్రా ఉన్నత విద్యా పరిశోధనా సంస్థ (డీమ్డ్ యూనివర్శిటీ) ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ అనాటమీ సదస్సు నిర్వహించనున్నామని ఆ సంస్థ అనాటమీ విభాగాధిపతి డాక్టర్ టి. విజయ సాగర్ తెలిపారు. దేశవ్యాప్తంగా అనాటమీ వైద్యనిపుణులైన సుమారు 300 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సులో మృతదేహాలను ఎంబ్లామింగ్ ద్వారా నిల్వచేయడం, త్రీడీ డిజిటల్ ద్వారా మృతదేహం లోపలి భాగాలను పరిశీలించడం వంటి అంశాలపై చర్చాపూర్వకమైన ప్రదర్శనలు కూడా జరుగుతాయని వివరించారు. ఇటీవల తమ విశ్వవిద్యాలయానికి చెందిన నిపుణుల బృందం అడిలైడ్ యూనివర్శిటీని సందర్శించి ఎంబ్లామింగ్ వర్క్‌షాపులో పాల్గొన్నారని, అక్కడి నైపుణ్యాన్ని దేశంలో ప్రవేశపెట్టాలన్న ఆలోచనతోనే అనాటమీ అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. అడిలైడ్ (ఆస్ట్రేలియా), టోకియోకు చెందిన ఎంబ్లామింగ్ నిపుణులు కెడావర్స్ (మానవ మృతదేహాల)కు ఎంబ్లామింగ్ చేసే పద్ధతులను వివరించనున్నారని విజయసాగర్ తెలిపారు.